


## మున్సిపాలిటీ నుంచి విలీన గ్రామాలకు
# విముక్తి లభించనుందా?

### సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో విలీన గ్రామాలు
### మాజీ మంత్రి ప్రత్తిపాటి చొరవతో మొదలైన కదలిక

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04**

మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల ప్రజల ఆకాంక్ష నెరవేరనుందా...? మున్సిపాలిటీలో విలీనమైన మూడు గ్రామాలు తిరిగి పంచాయితీలుగానే కొనసాగనున్నాయా...? ఈ దిశగానే అడుగులు పడనున్నాయా అంటే నిజమనే చెప్పాలి. అసలేం జరిగింది...? ఇప్పుడు ఏం జరగనుంది?.

**నాడు విలీనం.. నేడు నిర్జీవం...**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2020 సంవత్సరంలో చిలకలూరిపేట మున్సిపాలిటీకి సమీప గ్రామాలైన మనుకొండవారిపాలెం, పసుమర్రు, గణపవరంలను మున్సిపాలిటీలో విలీనం చేశారు. 2020 జనవరి 28వ తేదీన జీవో ఎం ఎస్ నంబర్ 260తో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మనుకొండవారిపాలెం, పసుమర్రు, గణపవరం గ్రామ పంచాయతీలను రద్దు చేసి వాటిని చిలకలూరిపేట మునిసిపాలిటీలో విలీనం చేశారు. అప్పటి వరకు వరకు 34 వార్డులకే పరిమితమైన మున్సిపాలిటీ మూడు గ్రామాల విలీనం తర్వాత 38 వార్డుగా ఏర్పటైంది. అదే రోజు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ %ఇ% అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మరో జారీ చేసింది. మూడు గ్రామాలను చిలకలూరిపేట మునిసిపాలిటీకి అధికారికంగా కలిపినట్లు ప్రకటించారు. దీంతో గ్రామ పంచాయతీ ల హోదా రద్దయింది. ఈ గ్రామాలు మునిసిపాలిటీ పరిధిలో ఉండటంతో పంచాయతీ రాజ్ పథకాలు, ఉపాధి హామి పథకం,15 వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఈ విలీన ప్రక్రియకు వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేయడంతో కోర్టు స్టే మంజూరు చేసింది . దీంతో విలీన గ్రామాల పరిస్థితి సందిగ్దంలో పడింది. మున్సిపల్ ఎన్నికలు కూడా జరిగి ఆయా గ్రామాలకు సంబంధించి కొంతమంది కౌన్సిలర్లుగా గెలుపొందారు. అయితే అప్పటి నుంచి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విలీన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించిన దాఖలాలులేవు. కనీసం పారిశుద్ధ్య కార్మికులతో కూడా పక్కాగా పూడికలు తీయించటం వంటివిచేయటం లేదని, వీధి దీపాలు అరకొరగానే ఏర్పాటు చేసి పురపాలికలు చేతులు దులిపేసుకుంటున్నాయనే అపవాదునుమూటగట్టుకున్నారు. మరోవైపు కోర్టులో స్టే కొనసాగుతుండటంతో అయా గ్రామ పంచాయితీల పరిధిలో పన్నులువసూలు చేయటం కూడా కూదరటం లేదు. అప్పటి నుంచి విలీన గ్రామాల పరిస్థితి కనీస అభివృద్ధికి నోచుకోలేదు.

**ప్రజల ఆందోళన...**

దీంతో విలీన గ్రామాల ప్రజల ఆందోళన మొదలైంది. తమను మున్సిపాలిటీ నుంచి తొలగించి పంచాయితీలుగా కొనసాగించాలన్న డిమాండ్ వ్యక్తమైంది. దీంతో 2024 నవంబర్ 26 (గణపవరం),2024 డిసెంబర్ 6 (పసుమర్రు),2025 ఫిబ్రవరి 10 (మనుకొండవారిపాలెం)లలో గ్రామ సభలు నిర్వహించబడ్డాయి. ప్రజలు ఏకగ్రీవంగా పంచాయతీ హోదా కోసం తీర్మానించి, తమ ఆకాంక్షను బలంగా వినిపించారు. ప్రజల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా అప్పటి ఎమ్మెల్యే తమ గ్రామాలను విలీనం చేశారని ప్రజలు మండి పడుతున్నారు.

**మాజీ మంత్రి ప్రత్తిపాటి ప్రత్యేక చొరవతో...**

కూటమి ప్రభుత్వం అధికారంకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి వినిపించారు. మున్సిపాలిటీ నుంచి మూడు గ్రామాల ను విముక్తి కలిగించి, పంచాయితీల ఆధ్వర్యంలో కొనసాగించటానికి ప్రయత్నాలు కొనసాగించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని మూడు గ్రామాలకు మళ్లీ గ్రామ పంచాయతీలు కొనసాగించాలని సూచించారు. దీంతో ఇదే అంశంపై త్వరలో మున్సిపాలిటీ తీర్మానం కూడా చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు. త్వరలోనే ఐదు సంవత్సరాలుగా విలీన గ్రామాల ప్రజల కష్టాలకు ముగింపు లభించే అవకాశం ఉంది.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## జాతీయ స్థాయి సమావేశాలలో
# మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కి అరుదైన గౌరవం..

స్థానిక సంస్థల బలోపేతం అంశం పై జాతీయ స్థాయి సమావేశాలలో మాట్లాడుతున్న : చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రఫాని



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**

హర్యానాలోని, గురుగ్రామ్ లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్ లతో"రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అంశంపై అవగాహన కల్పించడం కోసం జరుగుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి సమావేశాలలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఆ సమావేశాలలో పాల్గొన్న చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కి అరుదైన గౌరవం దక్కింది ఈ సమావేశాలలో స్థానిక సంస్థల బలోపేతం అంశం పై ఆయనకు మాట్లాడేందుకు హర్యానా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వేదిక అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ పట్టణ గ్రామ పంచాయతీలు మౌలిక వసతులు సదుపాయాల కల్పనలో స్థానిక సంస్థల



ప్రజా ప్రతినిధులు చేసిన తీర్మానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపేందుకు చొరవ చూపాలని..ముఖ్యంగా ప్రజా ప్రయోజనార్ధం చేసే తీర్మానాలను 2,3,సంవత్సరాలు కాలయాపన కాకుండా ప్రతి ఏటా పెట్టే వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టే నాటికి నిర్ణయాలు ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నట్లయితే స్థానిక సంస్థల బలోపేతం మార్గం సుగమం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతే కాకుండా పట్టణాలు,మేజర్ పంచాయతీలు, వేగంగా అభివృధి చెందాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా.ఉపాధి పారిశ్రామికరుణ కల్పనకు ఆయా మున్సిపాలిటీల మీద ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని సభ దృష్టికి తెచ్చారు. అదే విధముగా గ్రామపంచాయతీలు,కావచ్చు, మేజర్ పంచాయతీలు కావచ్చు,పట్టణాలుగ అభివృద్ధి పరిచే విధానంలో ప్రజారోగ్యం, ప్రణాళిక విభాగానిధి ముఖ్యమైన పాత్ర పోషించవలసివుంది. అందులో పట్టణ ప్రణాళిక విభాగాలు , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు తగినట్లుగా పని తీరు లేదని ,స్థానిక సంస్థల ప్రతీ నిధుల సూచికలను ఏ మాత్రం పాటించని విధముగా పట్టణ ప్రణాళిక విభాగాలు ఉంటున్నాయని. పట్టణ ప్రణాళిక విభాగాలు విధులు నిర్వహణ విధానాలను పున సమీక్ష చేయాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం చిలకలూరిపేట మున్సిపాలిటీ సంబంధించిన పలు అంశాలను. ఫైల్ రూపంలో కేంద్ర మంత్రులకు అందజేసినట్లు తెలిపారు.

## స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా
# పేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**

వంగవీటి మోహన రంగా 78వ జయంతి పురస్కరించుకొని చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశ్వనాథ్ థియేటర్ సెంటర్ నందు , అడ్డ రోడ్డు సెంటర్ నందు గల రంగా విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాడిన అసమాన ప్రజా నాయకుడు వంగవీటి అని అన్నారు. సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రంగా చనిపోయి మూడు దశాబ్దాలు అయినప్పటికీ రాష్ట్ర నలుమూలల రంగా విగ్రహాలు ఇప్పటికీ ఏర్పడుతున్నాయి అంటే ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఏ విధంగా గూడు కట్టుకొని ఉన్నాడో అర్థమవుతుందని అన్నారు. ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను అర్పించిన గొప్ప ప్రజానాయకుడు రంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అన్నారు. రంగా ఆశయాలను కొనసాగిస్తూ జనసేన పార్టీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్ తేజ, కాపు నాయకులు ఉయ్యూరు నరసింహారావు, షేక్ సుభాని, షేక్ మునీర్ హసన్, పటాన్ ఖాదర్బాషా, లీలా కిషోర్, మేకల రామారావు, దడదాసుల శరత్, కుంచనపల్లి సాంబశివరావు, గంగయ్య, సాంబ, వెంకట్, కరిముల్లా,వెంకటస్వామి, అయ్యప్ప స్వామి, విజయ శేఖర్ వీర మహిళలు ప్రసన్న లక్ష్మి, పరమేశ్వరి, శ్రావణి, సరళ, సుష్మ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా 78వ జయంతిని
# ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ యువత







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 4**

వంగవీటి మోహనరంగా 78వ జయంతిని పురస్కరించుకుని నరసరావుపేటలో రెండు వేర్వేరు కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంగా ప్రాణాలు అర్పించిన ప్రజాస్వామ్య విలువలు, సామాన్యుడి హక్కుల కోసం ఆయన పోరాటం గురించి చర్చించారు. అనంతరం పాతూరు యువత ఆధ్వర్యంలో ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నరసరావుపేట పాతూరు ప్రాంత యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏలూరి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగా జీవిత చరిత్ర, ప్రజా ఉద్యమాల్లో ఆయన పోరాటం, సామాజిక సేవల గురించి యువతకు వివరించి, రంగా ఆశయాలపై చర్చించారు. అనంతరం ఆయన విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి, కేక్ కట్ చేసి 78వ జయంతిని ఎంతో ఉత్సాహభరితంగా జరిపారు. ఈ కార్యక్రమం యువతలో చైతన్యం నింపిందిఅని అన్నారు. పాతూరు యువత రంగా గారి స్ఫూర్తితో సేవా దృక్పథాన్ని అవలంబించాలని తీర్మానించారు. అనంతరం పాతూరు యువత పేదవాళ్ళకి అన్నదానం కార్యక్రమాన్ని పాతూరు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా అభిమానులు జనసేన పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.గురజాల సమన్వయ కర్త కటికం అంకారావు, రొంపిచర్ల మండల అధ్యక్షులు అచ్చుల సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఫండింగ్ కమిటీ మెంబర్ బెల్లంకొండ ఈశ్వరర్రావు. గురజాల మండల అధ్యక్షులు రమేష్, పట్టణ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఆళ్ళ శ్రీనివాసరావు, సోము, చిందుకూరి శ్రీనివాసరావు, నారదాసు వెంకటేశ్వర్లు, ఆర్.కె. యాదవ్, గురజాల వాసు, తెడ్ల వెంకటేశ్వర్లు, మహబూబ్ సుభాని, నాగుల్ మీరా, ఖాజావలి, కొవ్వూరు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రంగా గారు చూపిన బాటలో నడుస్తూ సామాజిక సేవలో జనసేన పార్టీ ముందుంటుందని, యువతలో ఆయన ఆశయాల్ని నాటాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**ప్రజలకు కష్టం రాకుండా సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు**

**కామేపల్లిలో 40 లక్షలతో సిమెండ్ రోడ్డు ప్రారంభం**

**43 లక్షలతో జల్ జీవన్ మిషన్ కు శంకుస్థాపన**

**ఇంటింటికీ టీడీపీలో మంత్రి గొట్టిపాటి**

**పెన్ పవర్, జులై 4,అద్దంకి:**

ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు, మేనిఫేస్టో హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కామేపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అంతేకాకుండా గ్రామంలో 43 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇంటింటికీ మంచి నీటి పథకానికి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన మూడు చక్రాల స్కూటీలను ఏడుగురు దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో చివరగా గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి గొట్టిపాటి స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీల రూపంలో వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ



చేశారు. అదే విధంగా ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే దానిపై అధికారులు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.

**గత ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణితో ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది**

గత వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పెట్టుబడిదారులను బెదిరించి భయాందోళనలకు గురి చేయడంతో వారంతా రాష్ట్రం వదిలి వెళ్లిపోయారన్నారు అభివృద్ధి ఊసే లేకుండా అన్ని రంగాల్లోనూ అవినీతికి తెరలేపిన వైసీపీ నేతలు రాష్ట్ర సంపదను దోచుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరల గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని







మంత్రి గొట్టిపాటి వివరించారు. ఈ నేపథ్యంలోనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇచ్చిన హామీలల్లో డిఎస్సీ నిర్వహించామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛన్ల పెంపును ఇప్పటికే అమలు చేసామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా అమలు చేయనున్నామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తేలప్రోలు రమేష్, మాజీ జడ్పిటిసి చింతా రామారావు, గ్రామ సర్పంచ్ గుండపనేని సురేష్,గాడిపర్తి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు గాడిపర్తి వెంకట్రావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, చేవూరి వాసిరెడ్డి , టిడిపి మహిళా నాయకురాలు నాగబోతు సుజాత, మండల టిడిపి అధ్యక్షురాలు కొలికి గోవిందమ్మ, అధికారులు తాసిల్దార్ కె రవిబాబు ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి డిప్యూటీ తాసిల్దారు వెంకటరావు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తన పోరాటంతో మన్యం వీరుడు ప్రజల హృదయాల్లో నిలిచారు: ప్రత్తిపాటి

## పార్టీ శ్రేణులతో కలిసి అల్లూరికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం నివాళులు అర్పించారు. తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి అల్లూరికి ఘన నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. ఆ వీరుడి ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. మన్యం పులి అల్లూరి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి.. దేశం కోసం ప్రాణత్యాగం చేసి శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, తోట బ్రాహ్మస్వాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# మొహర్రం వేడుకను ప్రశాంతంగా జరుపుకోండి... జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపియస్

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 4**

పల్నాడు జిల్లా నరసరావుపేట జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపియస్ శుక్రవారం జిల్లా ప్రజలకు అందరు సోదరభావంతో మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు. చిన్న శరగత్, పెద్ద శరగత్ మరియు ఖత్తల్ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహర్రం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. అదే విధంగా జిల్లాలో మొహర్రం వేడుకలను పురస్కరించుకొని అన్ని చోట్ల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం, నరసరావు పేట.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 4**

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గంలోని 4వ, 5వ వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పలు కాలనీలను సందర్శించారు. ఆయన ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు సమస్యలను విన్నవించుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలు, వీధి లైట్ల దుస్థితి వంటి అంశాలపై ప్రజలు నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కొమ్మలపాటి శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం అని అన్నారు. శాసనసభలో గాని, సమాజంలో గాని ప్రతీ అడుగు ప్రజల కోసం వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ, తక్షణ పరిష్కారానికి మార్గం చూపుతాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కప్పలవాయి విజయ్ కుమార్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్ కుమార్, గట్టుపల్లి సత్యనారాయణ, మహిళా విభాగం సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో సి ఎస్ ఆర్ నిధులు ఉన్నప్పటికీ సూక్ష్మనీటి ఫిల్టర్ల నిర్మాణంలో నిర్లక్ష్యం పనికిరాదు

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను హెచ్చరించారు







**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూలై, 04:**

శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో గ్రామీణ నీటి సరఫరా ఫిల్టర్లు , అంగన్వాడి కేంద్రాల్లో వర్షపు నీటి నిర్మాణాల పురోగతిపై సమావేశం నిర్వహించి మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటిని శుద్ధి చేసే సూక్ష్మ నీటి ఫిల్టర్ (మైక్రో వాటర్ ఫిల్టర్)లను నిర్మించడంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు సరైన శ్రద్ధ చూపకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో బిపిసిఎల్, కోల్ ఇండియా లిమిటెడ్, హడ్కో ఇండియా లిమిటెడ్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, పవర్ గ్రిడ్, రైట్స్ లిమిటెడ్ తదితర కంపెనీలు కార్పొరేట్ సామాజిక బాధ్యత( సిఎస్ఆర్ )నిధులు సమకూర్చినప్పటికీ గత 4 నెలలుగా ఏమాత్రం పనిచేయక పురోగతి సాధించక పోవడం సరైనది కాదని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 53 సూక్ష్మ నీటి ఫిల్టర్ల నిర్మాణ పనులు 8.59 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు కాగా ఇప్పటివరకు 25 పనులను పూర్తి చేసి 4.33 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. మిగిలిన 23 పనులు పురోగతిలో ఉన్నాయని మరో 5 పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. ఇకనైనా ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత లక్ష్యం మేరకు వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికి కూడా చాలా వరకు బిల్లులు చెల్లింపు కోసం తన వద్దకు రావడం లేదని అసలు పనులు జరుగుతున్నాయా లేదా అని గట్టిగా ప్రశ్నించారు. చెల్లింపు చేసిన బిల్లులకు సంబంధించిన వినియోగ ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. ఇంకా ప్రారంభించని పనులను అవసరం లేదని రద్దు చేయుటకు ప్రతిపాదనలు పంపాలన్నారు. వాటి స్థానంలో కొత్త పనులు మంజూరు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై అవసరం ఉన్న పనులు మాత్రమే ప్రతిపాదించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో 702 వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు మంజూరు కాగా అందులో 305 పనులు పూర్తయ్యాయని, 182 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన నిర్మాణాలు కూడా సత్వరమే పూర్తి చేసేందుకు చొరవ చూపాలన్నారు. జిల్లాలో 122 అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అందులో నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులుఎదురవుతున్నాయని ఐసిడిఎస్ అధికారులు చెప్పగాగ్రామపంచాయతీ నిధులతో అక్కడ నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈసమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, సిపిఓ భీమరాజు ఆర్డబ్ల్యూఎస్ డి ఈలు ఏ ఈ లు ఐసిడిఎస్ సిడిపిఓలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రోశయ్యకు సముచిత స్మారకం నిర్మించాలి

## అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ -ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి



**పెన్ పవర్ చల్లపల్లి జూలై 4**

రాష్ట్ర ప్రభుత్వం రోశయ్యకు సముచిత స్మారకం నిర్మించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. శుక్రవారం అవనిగడ్డలో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి ఘనంగా జరిగింది. ఫైర్ స్టేషన్ వద్ద రోశయ్య విగ్రహానికి బుద్ధప్రసాద్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రానికి, ప్రత్యేకించి దివిసీమకు రోశయ్య చేసిన సేవలు స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కాలం ఆర్థిక మంత్రిగా సేవ చేసి రాష్ట్రం అప్పులపాలు కాకుండా కాపాడారని గుర్తు చేశారు. రోశయ్య కఠోరమైన క్రమశిక్షణతో ఆర్థిక శాఖ నిర్వహించారని తెలిపారు. రోశయ్యకు అవనిగడ్డతో అనుబంధం ఉందన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో ఈ ప్రాంతానికి సహాయం చేశారని తెలిపారు. 1990 తుఫాన్ సమయంలోనూ అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీలోనూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ మంత్రివర్గ సహచరునిగా ఆయనతో కలిసి పని చేసినట్లు తెలిపారు. పులిగడ్డ - పెనుమూడి బ్రిడ్జి కోసం తాను రాజీనామాకు సిద్ధపడినప్పుడు రోశయ్య వారించి పదవిలోనే ఉండి ప్రయత్నం చేయమని సూచించినట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అంత్యక్రియలకు ట్రాఫిక్ కారణంగా చంద్రబాబు సకాలంలో చేరుకోలేకపోయారని తెలుసుకుని రోశయ్య స్వయంగా చంద్రబాబుకు ఫోన్ చేసి సారీ చెప్పారని తెలిపారు. అదే రోశయ్య మృతి చెందితే ఏపీ సీఎంగా ఉన్న జగన్ కనీసం చూడటానికి కూడా రాలేదన్నారు. అవనిగడ్డలోను రోశయ్య విగ్రహం ఏర్పాటుకు అనేక అవరోధాలు ఏర్పరిస్తే, కూటమి ప్రభుత్వం రాగానే తాను విగ్రహం ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. తమిళనాడులో ఏ గవర్నరుకు ఇవ్వని విశేష గౌరవాన్ని జయలలిత రోశయ్యకు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రోశయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం రోశయ్య విగ్రహం ఏర్పాటు చేయటం హర్షదాయకం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘ కోశాధికారి నంబూరి వెంకటేశ్వరరావు, దేసు జగన్మోహనరావు, అద్దేపల్లి వెంకటేశ్వరరావు, నంబూరి సుబ్రహ్మణ్యం, కోడూరు సాంబశివరావు, కోడూరు సంపూర్ణ మల్లేశ్వరరావు, మానేపల్లి ప్రవీణ్, వేముల నాంచారయ్య, చిన్నంగారి రాము, చన్నగిరి అయ్యప్ప, కూటమి నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, ముద్దినేని చంద్రరావు, గుగ్గిలం శ్యాంకుమార్, యలవర్తి చిన్నా, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న బేతని కాలనీ స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూలై 4:**

బాపట్ల బేతనీ కాలనీకి చెందిన పాస్టర్ బెంజిమెన్ కుమారుడు నాని అనారోగ్యం కారణంగా చెన్నై హాస్పిటల్ చికిత్స పొందుతూ ఉండగా తమ వంతు సాయం గా తన ఆరోగ్య, మెరుగుపడాలని వైద్య ఖర్చుల నిమిత్తం బాపట్ల బేతనీ కాలనీ స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్, ప్రెసిడెంట్ ఆర్.వెస్లీ, సెక్రటరీ ఎన్. రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం. రవికుమార్, జాయింట్ సెక్రెటరీ డి. దేవ ప్రసాద్, టీ. సుదీర్, టీ.ఆనంద్, కమిటీ అడ్వైజర్ బి. కమల్ కుమార్, మరియు కాలనీ పెద్దలు ఆధ్వర్యంలో తలా ఒక చేయి వేసి చెన్నై హాస్పిటల్ కి వెళ్లి. 27.000 వేల రూపాయలు నాని తల్లిదండ్రులకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వెస్లీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో మా స్ప్రింగ్స ఆఫ్ లైఫ్ యూత్ ఎప్పుడూ ముందుంటారని అన్నారు. తదుపరి పాస్టర్ బెంజిమెన్ మాట్లాడుతూ కంట తాడిపెట్టిఈ కష్ట కాలం లో మీరు చేసిన సాయం మరచి పోలేమని మన బేతనీ కాలనీ స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్ అందరికీ వందనాలు అని అయన అన్నారు.

# కష్టాల్లో ఉన్న వృద్ధుని పట్ల స్పందించిన కలెక్టర్ డీకే బాలాజీ





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం,జూలై,4:**

నందివాడ మండలం పుట్టగుంట గ్రామానికి చెందిన వృద్ధులు గొన్నూరు సత్యనారాయణ రెడ్డి తన దివ్యాంగురాలైన కుమార్తె ఝాన్సీ లక్ష్మి సహాయంతో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మీకోసం సమావేశ మందిరం వద్ద కలుసుకొని తనపై తన కుమారుడు కాశి విశ్వనాథ వరప్రసాద్ రెడ్డి దాడి చేశారని, తనను ఇంటి నుంచి గెంటేశాడని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నందివాడ మండల తహసిల్దార్ గురుమూర్తిని, బాధిత సత్యనారాయణ రెడ్డి కుమారుడు విశ్వనాధ వరప్రసాద్ రెడ్డిని కూడా మచిలీపట్నం కలెక్టరేట్ కు పిలిపించారు. భవిష్యత్తులో అతను తన తండ్రి పై మరల దాడి చేస్తేచట్టపరమైన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. అంతేకాకుండా అతని తండ్రి సంరక్షణ బాధ్యత అతనిదేనని, ఆయన బాగోగులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బాధిత వృద్ధునిపై ప్రత్యేక దృష్టి సారించి మరలా అలాంటివి జరగకుండా చూడాలని సంబంధిత తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.

# స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య చిరస్మరణీయులు

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు







**స్టాఫ్ రిపోర్టర్,మచిలీపట్నం, (పెన్ పవర్)జులై, 04**

శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్లో స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం సందర్భంగా వారి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, వారు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అన్నారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి, బ్రిటిష్ వారి దోపిడిని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మహాయోధుడు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని కీర్తించారు. భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రు వాసి కావడం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఆయన మహాత్మా గాంధీతో కలిసి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయులన్నారు. వందేమాతరం, హోం రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం లాంటి ముఖ్యమైన ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారన్నారు. ఆయన బందరులోని జాతీయ కళాశాలలో అధ్యాపకులుగా పని చేశారని, నిరాడంబరమైన నిస్వార్థమైన జీవితం గడిపారని జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవని కొనియాడారు. నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే అందుకు ఇరువురు మహనీయుల త్యాగ ఫలితమేనని, వారి జయంతి, వర్ధంతుల సందర్భంగా వారి జీవిత విశేషాలను తెలుసుకొని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజాపరిషత్‌లో భారీగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు.కత్తెర హెనీ క్రిస్టినా





**పెన్ పవర్, గుంటూరు, జులై 4**

స్వాతంత్ర్య సమరయోధులు, బ్రిటీషర్ల పాలిట సింహస్వప్నంగా నిలిచిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం నందు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మరుపురానిది. స్వాంతంత్ర్యం పొందడానికి సాయుధపోరాటం ఒక్కటే మార్గమని నమ్మిన అల్లూరి. తన పోరాటపటిమతో బ్రిటీష్ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. అల్లూరిలాంటి మహనీయుడు మన రాష్ట్రంలో జన్మించడం అందరికీ గర్వకారణం. అల్లూరి ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరం పునరంకితమవుదాం అని చైర్ పర్సన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు, డిప్యూటీ సీఈఓ సిహెచ్. కృష్ణ , అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ , జెడ్ పి టి సి గుల్జార్ బేగం , జడ్పీటిసి నర్రా సుబ్బయ్య , జడ్పీటిసి ఓబుల్ రెడ్డి, మరియు పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూచిపూడి మోహన్ రావు , జెడ్పీ పరిపాలన అధికారులు.

# ఇంటింటికీ సుపరిపాలనలో తొలిఅడుగు - ఎమ్మెల్యే కాగిత





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 04:**
కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో 9 వ వార్డు మొగ్గయ్య కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.., ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న కరెంటు సరఫరా సమస్యను త్వరలోనే పరిష్కారం కానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యాం ( హన్ను), వార్డు ఇన్చార్జులు కమ్మగంటి వెంకటేశ్వరరావు (బాబు), పరసా జితేంద్ర, వెలికట్ల ప్రసాద్,అజయ్ కుమార్, యక్కల. బసవ, తెలుగుదేశం పార్టీ నాయకులుబట్ట. శంకరరావు, పరసా. సూర్యనారాయణ, మేడక. కిషోర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు "అల్లూరి"సీతారామరాజు- వీరుల త్యాగఫలం మనకు స్వాతంత్ర్యం.



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 4**
అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని వివేకానంద విగ్రహ సాధన కమిటీ మరియు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన భట్టిప్రోలు వివేకానంద స్ఫూర్తి స్థల్ వద్ద ఉన్న విగ్రహాలకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా స్వామి వివేకానందుని నిర్యాణం చెందిన రోజుగ కూడా ఇదే కావటం వారికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ 1897 జూలై 4న జన్మించి 1924 సంవత్సరంలో బ్రిటిష్ వారి తుపాకీ గుళ్ళకు గుండె చూపిన అల్లూరి బలియైపోయారన్నారు .27 సంవత్సరాల యుక్త వయసులోనే అనేక గ్రామాల నుంచి భారత స్వాతంత్రం కోసం సాయుధ దళాన్ని ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ల ముట్టటి ద్వారా ఆయుధాలు సేకరించి బ్రిటిష్ సామ్రాజ్యంపై భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు మనందరికీ ఆదర్శమని,మోసంతో అతి కిరాతకంగా బ్రిటిష్ వారు అల్లూరిని కాల్చి చంపివేశారని వారి త్యాగనిరతికి భారతదేశం మొత్తం కూడా రుణపడి ఉంటుందన్నారు. తెలుగువారిగా మనందరం కూడా గర్వించదగ్గ వ్యక్తి అల్లూరు సీతారామరాజు వీరుల త్యాగఫలంతోనే మనం స్వాతంత్రం సంపాదించామని వారి సేవలను కొనియాడారు. వివేకానందుడు ధ్యానినిష్టలో శివైక్యం చెందిన రోజు ఈ రోజు అని వారి బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో రావూరి సత్యనారాయణమూర్తి, జంజనం హేమశంకరరావు, చెన్నా ఉమామహేశ్వరరావు,పొన్నపల్లి సత్యనారాయణ, పడమట వెంకటేశ్వరరావు, చందులూరి రామకోటేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, క్రాప రవికుమార్,కాగిత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మండలాల అధికారులతో సమీక్ష

**-పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు.**




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 4**
ప్రభుత్వ ఆదేశాల మేరకు,ఈ రోజు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఒక ప్రత్యేక సమీక్షా సమావేశ%ళి% విజన్ నిజం 2047 మరియు పి 4 కార్యక్రమాల అమలుపై సమగ్ర చర్చ జరిగింది. నియోజకవర్గాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 15 శాతం వృద్ధిరేటు సాధించాలనే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో ప్రాధానం గా బంగారు కుటుంబాలు, మార్గదర్శి కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన ప్రభుత్వ పథకాలు, మద్దతును అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి మండలంలో వివిధ శాఖల అభివృద్ధి పనులపై సమన్వయంతో కూడిన కార్యాచరణ రూపొందించాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి నిర్దిష్ట దిశను ఇచ్చేలా సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో 2047 విజన్ కి సంబందించి వేమూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి బాపట్ల డి ఆర్ డి ఎ పి డి,వేమూరు నియోజకవర్గానికి చెందిన అయిదు మండలాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మరణం లేని మహా నాయకుడు రంగా, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి




**పెన్ పవర్, గుంటూరు, జులై. 4.**
పేదల కోసమే పుట్టి , పేదల కోసమే జీవించి , పేదల కోసం పోరాడుతూనే అమరుడైన స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వంగవీటి మోహన రంగా 78 వ జయంతి సందర్భంగా శుక్రవారం శ్రీనివాసరావుతోటలోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించ్చారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం పాటుబడిన వంగవీటి రంగా మరణం లేని మహా నాయకుడుగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టమొచ్చినా , ఎటువంటి ఆపద కలిగినా రంగన్నా అని పిలిస్తే చాలు మీకు నేనున్నాను అంటూ వారిని రంగా కంటికి రెప్పలా కాపాడుకునే వాడని కొనియాడారు. కులాలకు , మతాలకు అతీతంగా రంగా ప్రతీ ఒక్కరి గుండెల్లో సజీవంగా ఎప్పటికి ఉంటారన్నారు. రంగా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పోరాట పటిమ , ఉన్నతమైన వ్యక్తిత్వం, కొన్ని తరాల వరకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ మాట్లాడుతూ ఎటువంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదురుకోగల గుండె దైర్యం రంగా సొంతమన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు శ్రావణ కుమారి , సరోజినీ , విమలదేవి , బండారు రవీంద్ర, మెహబుబ్ బాషా , చింతకాయల సాయి , మిద్దె నాగరాజు , బద్రి , నైజాంబాబు ,మిరియాల వెంకట్ , కరీమ్, నందూరి స్వామి , జిలాని , అన్వేష్ , ఫణి, వడ్డే సుబ్బారావు , యర్ర శ్రీను , స్టూడియో బాలాజీ , ఇల్లా శేషు , వెంకట్ , పాలకాయల శివ, బీజేపీ రామకృష్ణ, జక్కా రాఘవులు , ములక్కాయ్ చిరంజీవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు




**పెన్ పవర్ ప్రతినిధి జులై 4**
నరసరావుపేట కాపు సంఘం రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా పట్టణంలోని కోట సెంటర్, బరంపేట, గుంటూరు రోడ్డు, సాయి నగర్, పల్నాడు బస్టాండ్ సెంటర్లలో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం శుక్రవారం రంగా మిత్రమండలి నాయకులు మాట్లాడుతూ. వంగవీటి మోహనరంగా బడుగు, బలహీన వర్గాలకు కార్మిక కక్షకులకు వారి ప్రతినిధిగా సహాయ సహకారాలు అందించారని, విజయవాడ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత వంగవీటి మోహనరంగాదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని రంగిశెట్టి రామకృష్ణ తదితర నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు పోతుల శంకర్, అల్లం శెట్టి మోహన్ రావు, రాయల శ్రీనివాసరావు, రంగిశెట్టి రామకృష్ణ, ఇతి రాజు రామ్మోహన్, బెల్లంకొండ నారాయణ, బొబ్బిలి నాయుడు, తిరుపతిరావు,ఢిల్లీ నాయుడు, తిరుమలశెట్టి శీను, అల్లా శీను, జూపల్లి కోటేశ్వరరావు,గాసి సాయి, నారదాసు వెంకటేశ్వర్లు, నరహరి, అచ్యుతు, జక్కా వెంకటేశ్వర్లు, చింతా మాధవరావు, అచ్చుల శీను, దామా శ్రీను, క్రోసూరీ రవి, ముళ్ళమూడి శీను, కాసా కుమార్ మరియు రాధారంగా మిత్రమండలి అధ్యక్షుడు పోతంశెట్టి రాము, బోనం జయరాం, అద్దెపల్లి ఆనంద్ బాబు, కృష్ణం శెట్టి గోవిందరావు, బెల్లంకొండ అనిల్ గుప్తా, శ్రీకాంత్. నాగరాజు.. కృష్ణం శెట్టి సిద్దయ్య, మహేష్, వేములయ్య, గోపి, అంకారావు, మిరియాల సుబ్బమ్మ, మాధవి, శ్రావణి, మల్లేశ్వరి, పెద్ద ఎత్తున రంగా అభిమానులు. కాపు సంఘాలు పాల్గొన్నారు.

# పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ

### వంగవీటి వ్యక్తి కాదు .. శక్తి -జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ

### వంగవీటి మోహనరంగా జయంతి సందర్బంగా ఘన నివాళులు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**
పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ అని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు. వంగవీటి మోహనరంగ జయంతి సందర్బంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కేబీ రోడ్డులోని వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చరణ్‌తేజ మాట్లాడుతూ తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన మహానాయకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. వంగవీటి మోహన రంగ ఒక కులానికి చెందినవారు కాదని, అందరివారని ఆయన్ను స్మరించుకోవడం అందరి కర్తవ్యమన్నారు. రంగా పేద బడుగు బలహీన నాయకులని, పేదల పట్ల సహృదయ భావంతో ఉంటూ.. ఎప్పుడు వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇచ్చేవారని గుర్తు చేశారు. పేదల పెన్నిధిగా వంగవీటి రంగా అందరి వాడని, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తిగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిమానం పొందిన నేతగా వంగవీటి రంగా గుర్తింపు పొందారన్నారు. రంగా ఒక వ్యక్తి కాదు అని, శక్తి. పేర్కొన్నారు. ఆయనకు అధికారం పట్ల ఆసక్తి లేదని, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పమే ఆయన్ని రాజకీయాల్లోకి నడిపించిందన్నారు. . పేదల కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఆయన నూరేళ్ల జీవితాన్ని అంకితం చేశారని వెల్లడించారు. ఆయన రాజకీయాల్లో ఉన్నా, ప్రజల మధ్య ఉన్నా %--% ఆయన మాట నిస్సహాయులకు ధైర్యం ఇచ్చిందని, వంగవీటి జీవితపు చివరి అంకం వరకు పేదల కోసం పరితపించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం వంగవీటి మోహనరంగ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని,చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా,నాదెండ్ల మండలం ఉపాధ్యక్షులు దరదాసుల శరత్, యడ్లపాడు మండల అధ్యక్షులు మేకల రామారావు, నాయకులు ఆముదాల.లీలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన అల్లూరి సీతారామరాజు. ఎమ్మెల్యే గల్లా మాధవి




**పెన్ పవర్, గుంటూరు, జూలై. 4**
అల్లూరి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి సదా స్మరణీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం నేటి తరం తెలుసుకోవాలన్నారు. గిరిజన ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించి వారితో కలిసి బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న ధీరుడు అల్లూరి అని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాదిపతులు, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు




**పెన్ పవర్ కారంపూడి జూలై 4**
మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో నడిబొడ్డున రంగ సెంటర్లో. స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతిని సందర్భంగా కారంపూడి పట్టణంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రంగా విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి కాపు సంఘం పెద్దలు యువత పాల్గొన్నారు.అనంతరం పెద్దలు రంగా గారి జీవిత చరిత్ర గురించి ఆయన పోరాటం సామాజిక సేవలు రంగా గారి ఆశయాలు విలువలు సామాన్యుడి హక్కుల కోసం ఆయన పోరాటం గురించి వివరించారు. అనంతరం ఆయన విగ్రహానికి గజమాల వేసి జోహార్ వి ఎమ్ రంగ అని నినాదాలు చేసుకుంటూ. పెద్దలు యువత కేక్ కట్ చేసి 78వ జయంతిని ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో యువత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ల నిర్మాణం లేకుండా రోడ్ల ప్రతిపాదనలు చెయ్యోద్దు -కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్ ,గుంటూరు, జులై. 4**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా నిర్మాణం చేసే డ్రైన్లు, రోడ్లు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ బృందావన్ గార్డెన్స్, పండరీపురం, విద్యా నగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ ల వారీగా పలు అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చామని, వాటిలో ప్రధానంగా డ్రైన్లు లెవల్స్ ఉండేలా నిర్మాణం సమయంలోనే ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్ల నిర్మాణం లేకుండా రోడ్ల ప్రతిపాదనలు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రతి ప్రాంతంలో సిసి రోడ్లు కాకుండా అక్కడి అవసరాలకు అనుగుణంగా తొలుత బిటి లేదా జిఎస్బి రోడ్లు నిర్మాణం చేయడంపై దృష్టి సారించాలన్నారు. పనులు జరిగే సమయంలోనే థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీల ద్వారా నాణ్యత పరీక్షలు చేయించాలని డిఈఈలకు స్పష్టం చేశారు. అనంతరం పారిశుధ్య పనులపై ప్రజారోగ్య అధికారులతో మాట్లాడుతూ ప్రజలు రోడ్ల మీద వ్యర్ధాలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో బహుళ అంతస్తు లేదా ఇతర భవనాలు డ్రైన్లను కవర్ చేస్తూ రోడ్ల మీదకు ర్యాంప్ లు నిర్మాణం చేయకుండా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ ప్రసాద్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయకత్వం ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామ రక్ష.. ఉన్మాదులకు పెద్ద శిక్ష: ప్రత్తిపాటి

గత ఐదేళ్లు ఆయన్ని వద్దను కున్నందుకు ప్రజలు చాలా నష్టపోయారు

చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు సర్వం కోల్పోయేవారు

యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**

కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం.. చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు శ్రీరామరక్ష అయితే.. వైసీపీకి పెద్ద శిక్ష అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. గుత్తావారిపాలెంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు.. డ్రైనేజ్ లు, కారుచోలలో రూ.25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణం, గ్రామ సచివాలయం, ఆరోగ్యకేంద్రం మరమ్మతు పనులకు గ్రామస్తులతో కలిసి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి, అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. గత పాలకుల విధ్వంస, దుర్మార్గపాలన తాలూకా చేదు జ్ఞాపకాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్న ప్రత్తిపాటి, చంద్రబాబు నాయకత్వం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రజలు ఊహించని మేలు జరుగుతుందన్నారు.

**గత పాలకుల లోపభూయిష్టసర్వే వల్ల భూ సర్వే సమస్యలు...**

సంవత్సరంలో చేసిన మంచిని ప్రజలు గ్రహించాలని, జరగబోయే మంచిని స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు ఆస్తులు.. భూములు కోల్పోయి రోడ్డునపడేవారని ప్రత్తిపాటి చెప్పారు. భూముల సర్వే గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి.. గత పాలకులు చేసిన లోపభూయిష్ట సర్వేవల్లే సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు.

**ముక్కూ..ముఖం తెలియనివారికి ఓట్లేసి నష్టపోయారు..**

గుత్తావారిపాలెంలో ఒక్కపని చేయకపోయినా.. గ్రామస్తుల ముక్కూ..ముఖం తెలియనివారికి గతంలో ఓట్లు వేసి తప్పుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఎక్కడినుంచో వచ్చిన వారికి ఓట్లు వేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. ఏనాడూ గ్రామాల గురించి పట్టించుకోని వారు.. పల్లెల కోసం పైసా ఖర్చుపెట్టనివారిని దగ్గరకు రానిస్తే, ఎంత నష్టపోయారో గత ఐదేళ్లలో అందరూ అనుభవించారని, మరలా అలాంటి తప్పులు చేయకుండా ప్రజలు జాగ్రత్త పడాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

**చంద్రబాబును వద్దనుకున్నందుకు చివరకు ఆస్తులు కోల్పోయారు..**

చంద్రబాబును వద్దనుకున్నందుకు రాష్ట్రం, ప్రజలు ఐదేళ్లు దారుణమైన దుస్థితి అనుభవించారని, అధికారంతో ప్రజల... ప్రభుత్వ ఆస్తులు కాజేయడం తప్ప గత పాలకులు చేసిందేమీ లేదన్నారు. తమకు గిట్టనివారి భూముల్ని కావాలనే నిషేధిత భూముల జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు.. కష్టాల నుంచి ప్రజలు ఏడాదిలో ఊపిరిపీల్చుకొని, ప్రశాంతంగా జీవిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలోని పొగాకు నిల్వలన్నీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించే బాధ్యత తనదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయిస్తామని స్పష్టంచేశారు. మీరు కోరినవేకాకుండా.. కోరనవి కూడా చేస్తామని, ఎవరు మీకోసం పనిచేస్తున్నారో ఆలోచించాలని ప్రత్తిపాటి ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్ మోహన్, ముద్దన నాగేశ్వరరావు, కందిమల్ల రఘురామారావు, కోటయ్య, షేక్ గోదే, సాంబశివరావు, గుత్తా వెంకటేశ్వర్లు, పోపూరి వెంకయ్య, శివరామకృష్ణ, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**మాచర్ల జులై 04 (పెన్ పవర్)**

సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ సైబర్ క్రైమ్ చీఫ్ అడ్వైజర్ ప్రదీప్ కుమార్ కొత్తపల్లి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ యనమదల వెంకటరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పలువురు సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్ ఫోన్ లోని తెలియని యాప్ లను డౌన్లోడ్ చేసుకోకూడదన్నారు. ఏటీఎంల వద్ద డబ్బులను విత్డ్రా చేసే సమయాలలో పాస్వర్డ్ ను ఎవరికి కనిపించకుండా ప్రెస్ చేయా లన్నారు. ఎప్పుడైనా సైబర్ క్రైమ్ కి బాదితులైనట్లైతే దగ్గరలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని, ఆన్లైన్ మోసాల నుండి జాగ్రత్తగా ఏవిధంగా ఉండాలనే విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. సైబర్ క్రైమ్ విభాగంలో ఉద్యోగ అవకాశాలగురించి విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, ఏ ఎస్ ఐ రమేష్, కళాశాల డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరి అవతారంలో అమ్మవార్లు





**మాచర్ల జులై 04 పెన్ పవర్**

మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ 2 లైన్లోని పోలేరమ్మ వారి గుడిలో ఈరోజు ఆషాడ మాసంలో అమ్మవారు లకు శాకంబరీ దేవి అవతారాలతో అలంకరించిన మహిళలు. ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న పోలేరమ్మ. కనకదుర్గమ్మ. నీలంపాటి అమ్మవారు. శాకాంబరి అవతారాలతో దర్శనమిస్తున్న దేవతలు ఉదయం నుంచి అమ్మవారి సేవలో భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొన్న మహిళలు.

## పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు !

రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య !

ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి



**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 04:**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య భజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వర ప్రసాదరావు తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అనేక మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని డా. కొల్లూరి అన్నారు. నేటి రాజకీయ యువ నాయకులు రోశయ్య గారి ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వర ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు బోదినపల్లి శ్యాం ప్రసాద్ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద ఆలపాటి లక్ష్మి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు కోశాధికారి పొన్నూరు అపర్ణ పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వంకదారు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించండి : ప్రత్తిపాటి

ప్లాట్ల కేటాయింపులో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించిన ప్రత్తిపాటి

ఆటోనగర్ సమస్యలపై వెంటనే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్, ఇతర అధికారుల్ని ఫోన్లో సంప్రదించిన ప్రత్తిపాటి.

ప్రత్తిపాటి స్పందనపై సంతోషం వ్యక్తం చేసిన మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ నాయకులు, కార్మికులు.

స్థానిక క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 04:**

ఆటోనగర్‌లో గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్లమరమ్మతులు చేపట్టి.. పిచ్చిచెట్లను తొలగించి.. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, అదనంగా 3.50 ఎకరాలు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని పట్టణపరిధిలోని ఆటోనగర్ కార్మికులు, మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిని కోరారు. అలానే చిలకలూరిపేట ఆటోనగర్లో 318 ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, స్థానికేతరులకు ఇవ్వడంవల్ల సమస్యలు ఏర్పడతాయని కార్మికులు ప్రత్తిపాటికి తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులతో పాటు, ఆటోనగర్ వర్కర్స్ ఆయనకు తమ సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. కార్మికులు చెప్పింది శ్రద్ధగా విన్న ప్రత్తిపాటి.. సమస్యల పరిష్కారం దిశగా వెంటనే స్పందించారు. అప్పటికప్పుడే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్మికుల తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు తమకు పంపిస్తానని, వెంటనే తమరు వాటిపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి డైరెక్టర్ని కోరారు. ముఖ్యంగా స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, ఇతర ప్రాంతాలవారిని ఆటోనగర్ లోకి అనుమతించవద్దని, ఇప్పటికే ఎవరికైనా ప్లాట్లు కేటాయిస్తే వాటిని రద్దుచేయాలని ప్రత్తిపాటి అభిషేక్ చక్రవర్తికి సూచించారు. ఎమ్మెల్యే సూచనలపై స్పందించిన డైరెక్టర్... వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. ఆటోనగర్ విస్తరణ కోసం అవసరమైతే అదనంగా భూమి సేకరించాలని ప్రత్తిపాటి స్థానిక ఎమ్మార్వోకు సూచించారు. ఆటోనగర్ సమస్యలపై ప్రత్తిపాటిని కలిసిన వారిలో సాంబశివరావు (బుజ్జి మేస్త్రీ), కొండలు, నభీఖాన్. టింకర్ బాబు, ఏపీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహారావు ఉన్నారు.

**ఆటోనగర్ ఏర్పాటుచేసిందే టీడీపీ ప్రభుత్వం..**

చిలకలూరిపేట కార్మికుల కోసం టీడీపీ ప్రభుత్వంలోనే ఆటోనగర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 2014-19 మధ్యనే అర్హులైన కార్మికులకు ప్లాట్లు కేటాయించి, అన్నిసౌకర్యాలు కల్పించి పనులు చేసుకునేలా చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆటోనగర్ ను పూర్తిగా నిర్లక్ష్యంచేసి, కనీస వసతులు కూడా లేకుండా చేసి, కార్మికుల్ని కష్టాలపాలు చేసిందని ప్రత్తిపాటి చెప్పారు.

**ఆటోనగర్ వర్కర్స్ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతాను..**

త్వరలోనే ఆటోనగర్ కు వచ్చి పరిశీలించి, అక్కడి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి అయినా ఆటో వర్కర్స్ కు న్యాయం చేస్తానని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ప్రత్తిపాటి స్పందనపై సంతోషం వ్యక్తంచేసిన మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు.. కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు. గ్రీవెన్స్ లో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల యంత్రాంగం దృష్టిపెట్టాలని, ముఖ్యంగా తల్లికి వందన లబ్ధి పొందడంలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బందుల్ని త్వరితగతిన పరిష్కరించాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

## ఘనంగా వెంకయ్య వర్ధంతి -దయనీయ స్థితిలో మనుమరాలు భవాని




**వేటపాలెం, పెన్ పవర్, జులై 04**

జాతీయ త్రివర్ణపతాక రూప శిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలు వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగా జరిగాయి. చీరాల మండలం దేవాంగపురిలోని వెంకయ్య మనవరాలు భవాని గృహంలో జరిగాయి. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీఅధ్యక్షులు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వాతంత్ర సమరయోధునిగా ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. కృష్ణాజిల్లా దివి తాలూకా పెద్ద కల్లేపల్లి గ్రామంలో 18 78 జన్మించారని తెలిపారు. ఉన్నత చదువులు చదివిన ఆయన చరిత్ర అధ్యాపకుడిగా లీడర్ గా పని చేసి విద్యార్థులనుఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దేందుకు కృషి చేశారని వివరించారు. స్వాతంత్ర పోరాటంలో అలనాటి మేటినాయకులతో ఎంతో పరిచయం ఉందని వివరించారు. వెంకయ్య మనవరాలు భవాని దీనస్థితిలో ఉన్నదని, అనారోగ్యానికి గురై కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇంటి నిర్మాణం జరిగిన అది శిథిలావస్థకు చేరిందని వివరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని వారిని అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీతారామయ్య భవాని దంపతులను వేటపాలెం రోటరీ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏవి సురేష్ బాబు, కార్యదర్శి అక్కల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలతోనే సుపరిపాలన..!

-మండాదిలో ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి: జులై 04 (పెన్ పవర్)**

కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో సంస్కరణలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు అడుగులు వేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం, మండాది గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం గురువారం రాత్రి పొద్దుపోయే వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముందుగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.., కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఆయన వివరించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన విధ్వంసకర పాలన నుంచి నేడు చంద్రబాబు వికాసం వైపు రాష్ట్ర ప్రగతిని తొలి అడుగు వేసేలా పాటుపడుతున్నారని ఆయన చెప్పారు. రాజధాని, పోలవరం పనులు పరుగులు పెడుతున్నాయని, మంత్రి లోకేష్ నేతృత్వంలో యువత ఉద్యోగ ఉపాధి లక్ష్యంగా లక్షల కోట్ల పెట్టుబడులతో నూతన పరిశ్రమలు, ఐటీ సంస్థల స్థాపన జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పించిన ఎమ్మార్వో



**చిన్నగంజాం, పెన్ పవర్, జూలై 04**

చిన్నగంజాం తహసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రభాకరరావు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు క్రియాశీల పాత్ర పోషించాడని అన్నారు.

## ప్రజా దర్బార్‌లో 155 అర్జీలు స్వీకరణ

**చీరాల,పెన్ పవర్,జూలై 04**

చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం కూటమి నాయకులు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల వద్దనుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖకు పంపించి సమస్యలను త్వరగతిన పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. సుమారుగా155 అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్,గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని, తదితరులు పాల్గొన్నారు.

